

# దాగని నిజం

కందుకూరి వెంకట మహాలక్ష్మి

**"తప్పు లెక్కపెట్టేనేమో" అని మళ్ళీ జాగ్రత్తగా లెక్కపెట్టాడు ఫణి. మళ్ళీ అంతే తేడా వచ్చింది. మళ్ళీ మరోసారి లెక్కపెట్టాడు. సరిగ్గా రెండొందలే తక్కువ వున్నాయి. డబ్బు మళ్ళీ పర్సులో పెట్టి ఆలోచనలో పడ్డాడు ఫణి.**

గత రెండు నెలలుగా తను తెచ్చిపెట్టిన జీతంలోంచి రెండేసి వందలు తక్కువవుతోంది. ఇంట్లో వుండేది తనూ విద్యా మాత్రమే.

విద్యని అనుమానించడానికి ఆస్కారమే లేదు. తను కాపరానికొచ్చిన దగ్గరనుంచీ ఎన్నడూ తనతో చెప్పకుండా ఒక పైసా తీసి ఎరగదు. అయినా తను భార్యని ఏం ఆంక్షలు పెడుతున్నాడని? ఆమె అడిగినదంతా తెచ్చి చేతిలో పోస్తాడు. అలాగని ఆమె ఎప్పుడూ దుబారా చెయ్యలేదు. ఎవరికేం పెట్టాలన్నా, ఏం ఖర్చు చేసినా తనతో చెప్పే పెడుతుంది. అలాంటి విద్య ఎందుకీ నీచపు పని చేస్తుంది? మరి ఇంకెవరున్నారు నా పర్సులో డబ్బు తియ్యడానికి? రెండు నెలలుగా తను జీతం తెచ్చి పర్సులోంచి తీసి భార్యకివ్వడానికి ముందే ఎవరో రెండేసి వందలు కొట్టేస్తున్నారు. ఆఫీసులో ఎవరన్నా కొట్టేస్తున్నారేమో అని ఈసారి ఇంటికి రాగానే రాత్రి లెక్క చూసి పెట్టిన డబ్బు ఉదయం విద్యకి ఇంటి ఖర్చుకిచ్చి, మిగిలింది బ్యాంకిలో వేద్దామని లెక్క చూసేసరికి రెండొందలు తక్కువ వున్నాయి. రాత్రి పనిమనిషి కూడా వుండదే!

ఓసారి ఆఫీసు డబ్బు బ్యాంకి టైమయిపోడంతో ఇంటికి తెచ్చి బీరువాలో వుంచాడు. మర్నాడు ఆఫీసుకెళ్తూ బ్యాంకిలో జమచేసి వెళ్దామని ఉదయం బ్యాంకికెళ్తూ డబ్బు లెక్క చూసుకుంటే, అందులోవి మూడు వేలు తగ్గాయి. విద్యని పిల్చి అడిగితే నేనెందుకు తీస్తానండీ?" అంది నొచ్చుకుంటూ. విద్య ముఖం చూడగానే తనలా అడిగినందుకు తన్ని తనే తిట్టుకున్నాడు. అయినా తన జీవిత భాగస్వామిని అనుమానించడమా? తన కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న విద్య మీదా ఈ అభాండం వెయ్యడం. అసలు ఈ



ఆలోచనెలా వచ్చింది నాకు?" అని తన్ని తానే నిందించుకున్నాడు ఫణి.

తల నొప్పిగా ఉందని అరపూట శలవు పెట్టి ఇంటికొచ్చిన ఫణి ఇల్లు తాళంపెట్టి ఉండటంతో వరండాలో పచార్లు చెయ్యసాగాడు.

వీధిలో ఆగిన ఆటోలోంచి దిగిన విద్య ఫణిని చూసి తడబడిపోతూ 'ఎప్పుడొచ్చారు?' అంది. తల నొప్పిగా వుంటేనూ శలవుపెట్టి వచ్చాను. నువ్వెక్కడనుంచి?" అంటూ విద్య ముఖంలోకి చూస్తూ అడిగినదానికి "అబ్బే అలా బజార్లోకి వెళ్ళాను, కాస్త కాఫీ తెస్తానుండండి" అంటూ తప్పించుకుని గబగబా లోపలి కెళ్ళిన విద్యని చూస్తూ దగ్గరే వున్న బజారు నుంచి ఆటోలో రావలసిన అవసరం ఏమొచ్చిందా?" అని ఆలోచించసాగాడు. ఈ మధ్య విద్యలో ఏదో మార్పొచ్చినట్లనిపించింది ఫణికి.

క్యాంపు నుంచి ఇంటికొచ్చిన ఫణికి లోపల ఎవరివో మాటలు వినబడటంతో తలుపు తట్టకుండా ఆగి వినసాగాడు.

'అమ్మా ధరలు పెరిగిపోయాయి కదా? రెండొందలే ఎలా సరిపోతాయి మీరే చెప్పండి. అందులో చిన్నపిల్లల తిండి సామాన్ల ఖరీదులు మరీ పెరిగిపోయాయమ్మా!"

"అయితే ఈ నెల నుంచీ రెండొందల యాభై ఇస్తాను. సరిపోతుందా? ఇదిగో తీసుకో. ఈ డబ్బు నీ ఖర్చులకి తగలెయ్యకు. అంతా నా పిల్లాడి కోసమే ఖర్చు చెయ్యాలి తెలుసా? ఆ ఇంద. తీసుకుని దొడ్డి త్రోవన వెళ్ళు" అంటున్న విద్య గొంతుక విని మతి చలించినట్లు నిలబడిపోయాడు. వెంటనే ఏదో తోచి గబగబా బైటికెళ్ళి వీధి చివర నిలబడి తన ఇంటి దొడ్డి త్రోవని బైటికొచ్చిన ఆ వ్యక్తిని అనుసరించసాగాడు ఫణి.

మారుమూలగా వున్న గుడిసెలోకి వెళ్ళిన ఈ ముసలామె లోపలికెళ్ళి ఏడుస్తున్న పిల్లాడిని ఊరుకోబెట్టడం పక్కగా నిలబడి విన్నాడు.

ఫణి తల గిర్రున తిరిగిపోతున్నట్లనిపించింది. 'ఇందాక విద్య ఈ డబ్బు నా పిల్లాడికే వాడాలి' అన్న మాటలు అతని మెదడుని తొల్చెయ్యసాగాయి.

'ఎంత మోసం! ఎంత దగా! ఛీ ఛీ ఈ ఆడాళ్ళింతేనన్నమాట! ఎంతో నమ్మించి మోసం చెయ్యగల శక్తి వీళ్ళల్లో వుంది" అనుకుంటూ వెనుతిరిగాడు.

ఇంటికెళ్ళాలనిపించలేదు. అలా పార్కులోకెళ్ళి కూర్చున్నాడు. ఏం చెయ్యాలో తెలీటం లేదు. ఓసారి విద్యని కసితీరా తిట్టి, కొట్టాలనిపిస్తోంది. ఓసారి విడాకులిచ్చి పొమ్మనాలనిపిస్తోంది. మరోసారి ముక్కలు ముక్కలుగా నరికెయ్యాలన్నంత ఆవేశం వచ్చేస్తోంది. ఆఖరికి ఏం చెయ్యలేని నిస్సహాయత ఆవరించింది. లేచి నెమ్మదిగా ఇంటికెళ్ళాడు. తలుపు తీసిన విద్య ఫణిని చూస్తూనే "ఏమయిందండీ? అలా వున్నారేం? ఏ ట్రెయిన్‌లో వచ్చారు?" అంటూ ఆతృతగా అడిగిన ప్రశ్నలకి ఆమెకేసి ఓసారి తీక్షణంగా చూసి, తిన్నగా వెళ్ళి మంచమెక్కి దుప్పటి తీసి ముసుగు తన్నాడు. విద్య ఎంత బ్రతిమాలినా మంచినీళ్ళన్నా ముట్టని ఫణికి ఎంత ప్రయత్నించినా నిద్ర కూడా పట్టడం లేదు. ఆలోచనలు, ఆవేశం, కసీ కలగలిపి అతన్ని దగ్ధం చేస్తున్నాయి. పిచ్చిగా అటూ, ఇటూ దొర్లసాగాడు. పక్కనే పడుకున్న విద్య ఫణిని చూసి 'ఏమయిందండీ? వంట్లో బాగా లేదా? డాక్టర్ని పిలవనా? ఇందాకటి నుంచీ చూస్తున్నాను మీలో మీరే ఏదో బాధపడుతున్నట్లున్నారు. నాకు చెప్పకూడదా?" అంటూ వంటిమీద చెయ్యి వెయ్యగానే ఏసిడ్ పోసినట్లుగా కాలిపోయిందతని శరీరం ఆమె స్పర్శకి.

## పెళ్ళయినోడే బెటర్!

విశ్వసుందరి అభిరుచులే వేరు! పెళ్ళి కాకుండానే ఓ పెంపుడు బిడ్డకి తల్లయిన సుస్మిత, తాజాగా "పెళ్ళయిన బాయ్ ఫ్రెండే బెటరంటూ" సరికొత్త రాగాన్ని ఆలపిస్తోంది. 'రకరకాలుగా వినిపిస్తున్న సంబంధాల సంగతేంటి అమ్మడూ?' అనడిగితే "ఎవరెన్ని అనుకున్నా మన రూటు మనదే!" అంటూ జవాబిచ్చింది. 'పెళ్ళయిన బాయ్‌ఫ్రెండ్ వెంట తిరుగుతున్నావంటున్నారే?' అనడిగితే "తప్పేముంది? నిజానికి పెళ్ళయిన బాయ్‌ఫ్రెండే బెటరండీ! అతనైతే అన్నిటిలోనూ అవగాహన కలిగి ఉంటాడు. ఏమంటారు?" అంటూ తన అభిరుచిని బహిర్గత పరిచింది విశ్వసుందరి.


చదవండి! చదివించండి!!

ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాస పత్రిక

మే 2004 సంచిక

విజ్ఞాన వినోదాల విపంచిక



"ఛీ దూరంగా ఫో" అన్నాడు అరిచినట్టే ఆవేశం పట్టలేక.

"ఏమయిందండీ మీకు ఈ వేళ?" అన్న విద్య మాటలకి జవాబుగా ఆమె చెంప ఛెళ్ళుమంది.

'రాస్కెల్ ఎవడికి కన్నావే ఆ పిల్లాడిని? పెళ్ళికి ముందో మొగుడున్నాడని చెప్పలేదేమే దొంగపీనుగా? నా డబ్బు దొంగిలించి నెలనెలా ఎవడికో కన్న వెధవని పోషిస్తున్నావే? నీచు రాలా! ఎంత మోసగత్తెవే!" అంటూ ఆవేశంతో లేచి ఆమె పీకని రెండు చేతుల్తో పట్టుకోబోయిన ఫణిని విద్య తప్పించుకుని వుండకపోయి వుంటే వెంటనే శవంగా మారిపోయి వుండేది. విద్య గబగబా తలుపులు తెరుచుకుని బైటికెళ్ళిపోయింది.

ఆవేశంతో సెగలు కక్కుతున్న అతని శరీరం ఆ చర్యతో నీరసం కమ్మి వెనక్కి వాలిపోయింది.

'రాస్కెల్ ఎక్కడికెళ్తుందీ రాత్రి! ఆ మొగుడి దగ్గరకేనా'? వెళ్ళనీ శని వదిలిపోతుంది. అలాంటి దానితో రాజీపడి చస్తే మళ్ళీ కాపరం చెయ్యలేను. పీడొదిలింది!" అనుకుని పదుకున్నాడు ఫణి.

ఎవరో వచ్చిన అలికిడికి కళ్ళు తెరిచి చూశాడు. తెలతెలవారుతోంది. ఎదురుగా విద్య ఓ బాబుతో గదిలో నిలబడి వుంది.

తోక తొక్కిన త్రాచులా చర్రున లేచిన ఫణిని, నిప్పులు కక్కుతున్నట్లున్న కళ్ళతో 'ఆగండక్కడే' అన్న విద్య మాటలు షాక్ కొట్టినట్లయి నిలబడిపోయాడు.

"ఈ అనాథకి డబ్బెందుకిచ్చి పోషిస్తున్నానో తెలుసుకుని, నే చేసింది తప్పయితే అప్పుడు నా పీక నొక్కండి"

ఈ బాబుని చూడండి. ఎంత పండులాగున్నాడో! కామాంధుడెవడికో పుట్టాడుట. ఆ తల్లి వాడిని దరిద్రం వల్ల పెంచలేక బాధపడుతుంటే జాలికొద్దీ నేను దానికి కొంత డబ్బిచ్చి, బాబుని తెచ్చి, ఇన్నాళ్ళూ ఓ ముసలమ్మ దగ్గరుంచి, నెలనెలా డబ్బిచ్చి పెంచుతున్నాను. ఈ రోజు నుంచి ఈ బాబు మన కొడుకేనండీ!" అన్న మాటలకి చేష్టలుడిగి నిలబడిపోయిన ఫణి "తన తప్పు కప్పెట్టుకోడానికి అల్లిన కథ కాదు కదా!" అన్న అనుమానంతో ఆమెకేసి చూశాడు.

విద్య మాత్రం అతన్ని పట్టించుకోకుండా మాటల మధ్యలో ఆ పిల్లాడిని ఎత్తుకు ఆడిస్తూ చెప్పుకుపోతోంది.

ఫణికి ఆ పిల్లాడిని చూస్తుంటే కంపరంగా వుంది. 'విద్యకి మతిగానీ పోలేదుకదా?' అనుకున్నాడు.

"చూడండి! ఓ వ్యక్తిని ఊబిలోకి తొయ్యడం చాలా తేలిక, కానీ ఓ చెయ్యి ఆసరా ఇచ్చి ఊబిలోని వ్యక్తిని బైటికి లాగడం చాలా కష్టం. ఒకవేళ లాగినా తమకాబురద అంటుతుందన్న భయంతో చేయూతనివ్వనివారు కొందరయితే, ఆ ఊబిలోనివారిని మరింత లోతుకు తోసేవారు కొందరుంటారు. సరే ఉపోద్ఘాతం వద్దుగానీ అసలు విషయం చెప్తాను వినండి" అంది నవ్వుతూ అసహనంగా ముఖం పెట్టిన భర్తని చూస్తూ.

తరచూ బజారుకెళ్ళే నాకు, జంక్షన్‌వద్ద ఈ బాబుని ఎత్తుకుని వచ్చే పోయేవారిని అడుక్కునే ముష్టిది కనపడేది. దుక్కలావున్న దాన్ని చూస్తే నాకు వళ్ళు మండేది. చెయ్యి జాపి ముష్టడిగినదాన్ని "ఏం దుక్కలాగున్నావు, వయసులో వున్నదానివి కష్టపడి ఏ కూలో, నాలో చేసుకోకూడదూ?" అన్న మాటలకి నిట్టూరుస్తూ నవ్వి "పనా తల్లీ! నిజమేనమ్మా దుక్కలా వున్నాను గనకే నాకెవ్వరూ పనివ్వటం లేదు తల్లీ. వయసులో వున్నానుగనకే ఆడోళ్ళు

*(మిగతా 34వ పేజీలో చూడండి)*

### గురుదేవో మహేశ్వరః

## మీ సమస్యలకు పరిష్కారాలు

**"వేమనారాధ్యస్వామి'**

*నా చిన్న కూతురి సంసారం సరిగాలేదు. వారి శ్రీవారు ప్రతినిత్యం వేధిస్తున్నారు. ఇద్దరు మగబిడ్డలు. వారి స్వభావం మారుతుందా? నా బిడ్డ సంసారం సరిగా సాగుతుందా? ప్రస్తుతం మా దగ్గరే వుంటున్నది. పరిష్కారం తెలియజేయండి.*

***- జి.మోహనరావు, తిరునింద్రవూరు***

మీ చిన్నకూతురు ఇంట్లో ఏదో ఒక శుభకార్యం జరగవలసి వుంది. అప్పట్నుంచీ అన్నివిధాలా కలిసి వస్తుంది. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని ప్రతి మంగళవారం ఆరాధించమని చెప్పండి. 2004 అక్టోబర్ నుంచి మంచిరోజులు వస్తాయి.

*మా నాన్నగారి ఆరోగ్యం బాగుండలేదు. ఆయన సంపాదించే స్థితిలో లేరు. నా మీదనే కుటుంబ భారం నడవాలి. నాకు ఒక అక్క వుంది. 2 నెలల క్రితం పెళ్ళి అయింది. చేసిన అప్పులు తీరాలి. కుటుంబ భారం మోయాలి. ఎవరిదగ్గర పనిచేసినా కష్టానికి తగిన ఫలితం లభించటం లేదు. నాకు చిన్నతనంలోనే అయోమయస్థితి ఏర్పడింది. ఏం చేయటానికి పాలుపోవటం లేదు. నేను బి.కాం. చదివాను. నాకు లక్ష్మీ కటాక్షం ఎప్పుడు కలుగుతుందో, దానికి నేను చేయవలసింది ఏమిటో తెలుపగలరు.*

***- నాథ్, గంపలగూడెం***

మీ ఇంట్లోని పనికిరాని పాత వస్తువుల్ని అమ్మివేయండి. ప్రతి బుధవారం విష్ణు సహస్రనామం పారాయణం చేయండి. వీలుకానిచో ఒక పర్యాయం తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామివారిని దర్శించడానికి ప్రయత్నించండి. ఆరు నెలల నుంచి అన్నీ అనుకూలంగా ఉంటాయి.

*ఈ శీర్షికకు ప్రశ్నలను పంపేవారు, తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ, సమయం, నక్షత్రం, నివసించే ప్రాంతం వివరంగా రాసి మాకు పంపండి. వారం వారం మీ ప్రశ్నలకు "వేమనారాధ్యస్వామి'గారు మీ సమస్యలకు ఉపాసనాబలంతో పరిష్కారాలు చెబుతారు.*

***- ఎడిటర్***

పనికెట్టుకోకపోతే, కూలికెళ్తే మగ మహారాజులు నీ రేటెంత? అంటూ కన్ను గీటుతారు తల్లీ. అసలు ముష్టెత్తుకునే ఖర్మ ఎందుకొచ్చిందని అడగరేం? అమ్మా! ఓ క్షణం ఆగండి, అడిగారు గనక నా చరిత్ర విని వెళ్ళండి తల్లీ" అంది. నాకెందుకో ఆ కథ వినాలనిపించి.

❋ ❋ ❋

"మా అమ్మ ఓ దొరబాబింట్లో వంట చేస్తూ తండ్రి లేని నన్ను చదివించసాగింది. నేనూ, మా అమ్మ దొరగారింట్లోనే వెనకగా వుండే గదిలో వుండేవాళ్ళం.

ఓ రోజు దొరగారి భార్యకి సుస్తీ చెయ్యడంతో ఆసుపత్రిలో చేర్చారు. మా అమ్మ ఆయమ్మకి సాయం పడుకుందుకెళ్ళింది. ఒంటరిగా పడుకున్న నాకు రాత్రి తలుపు తట్టిన శబ్దమయి లేచి వెళ్ళి తలుపు తీశాను. అరవై సంవత్సరాలు పైబడ్డ దొరగారు.

'లచ్చిమీ కాస్త కాళ్ళకి నూనె రాసి పట్టి పెట్టవే. ఎందుకో నొప్పిగా వున్నాయి" అన్న దానికి, మంచీ చెడూ ఎరగని నేను లేచి దొర గారి వెంట మేడమీదకెళ్ళాను. కొబ్బరి నూనె సీసాతో దొరగారి మంచం మీద కూర్చున్న నన్ను దొరగారు లేచి ఒక్కసారిగా వాటేసుకు న్నారు. ఏం చెయ్యాలో తోచని నేను కంగారు పడి కేకలు పెట్టబోతే బలంగా నా నోరు నొక్కి పదిహేనేళ్ళ నా పరువంతో తన కామదాహం తీరేవరకూ ఆటలాడి పంపేశారు.

పిచ్చిగా ఏడుస్తూ కూర్చున్న నన్ను ఉదయాన్నే వచ్చిన నా తల్లి చూసి జరిగిన దంతా తెలుసుకుని ఉగ్రురాలై, వెనుతిరిగి దొర గారింట్లోకి పరిగెత్తింది. అంతలోనే 'అమ్మో!' అన్న చావుకేక విని నేను కంగారుగా పరిగె త్తాను. తల పగిలి నెత్తురు మడుగులో కొట్టు కుంటున్న నా తల్లిని చూసి కెవ్వున కేకవేసి పడిపోయాను. అంతే నాకు స్పృహ వచ్చేసరికి నేను ఊరూ, పేరూ తెలియని ఓ సత్రంలో పడున్నాను. లేచి ఏం చెయ్యాలో తెలీక ఏడుస్తూ కూర్చున్నాను. సాయంకాలందాకా అలాగే కూర్చున్న నన్ను కొందరు ముష్టివాళ్ళు ఓదార్చి కాస్త అన్నం పెట్టారు. అలా రెండు రోజులు గడిచాక ఏదన్నా పని చేసుకు బ్రతుకుదామన్న ఉద్దేశ్యంతో ఎందరిళ్ళకో వెళ్ళి ఏడో తరగతి చదువుతున్నాననీ ఏదన్నా పనిప్పించమనీ అడిగినదానికి, వెర్రిదాన్ని చూసినట్లు చూసి, 'ఎమ్మె, ఎమ్మెస్సీలకే

# దాగని నిజం

(31వ పేజీ తరువాయి)

దిక్కులేని రోజుల్లో నీ ఏడోక్లాసు ఏడవడానికి కూడా పనికిరాదు ఫొమ్మన్నారు. ఇంక లాభం లేదని కొందరిళ్ళకెళ్ళి వంటపని చేస్తానన్నదానికి నా పుట్టుపూర్వోత్తరాలడిగి, నిజం చెప్పిన నన్ను చూసి భయపడి వద్ద న్నారు. ఒకళ్ళిద్దరు పెట్టుకున్నా ఆ ఇంటి మగ వాళ్ళ జుగుప్సాకరమైన ప్రవర్తనకి వదిలెయ్య వలసి వచ్చింది. అదీ కాదని ఆఖరికి అంట్లు తోముదామన్నా నా వయసు దానికీ అడ్డొచ్చి ఎవ్వరూ పెట్టుకునేవారు కాదు. కొన్ని రోజులు కూలిపనికెళ్ళాను. అక్కడా ఇదేవిధమైన బాధ




ఎదురవడంతో భరించలేక మానేశాను. తోటి ఆడవాళ్ళు అనుమానపు చూపుల్తో బాధిస్తే లేత వయసువాళ్ళు కూడా వెధవ్వేషాలేసి వేపుకు తిన్నారు. అన్నివిధాలా ఓడిపోయిన నేను మళ్ళీ ఆ సత్రంకే చేరి అనాడు తిండెట్టిన ముష్టి వాళ్ళతో ఇలా అడుక్కుని బ్రతుకుతున్నాను. నలుగురూ తిరిగే ఈ రోడ్డుమీదే నాకు రక్షణ దొరుకుతోంది. రాత్రుళ్ళు తోటివారి పక్కన తల దాచుకుంటున్నానమ్మా" అని ముఖానికి పట్టిన చెమట తుడుచుకుని ఓ క్షణం ఆగినదాన్ని "ఊ అయితే ఈ పిల్లాడు?" అన్నాను అప్పటికే ద్రవించిపోయిన గుండెల్ని రాసుకుంటూ. మిగతా చరిత్ర కూడా వినాలన్న ఆతృతతో.

"అదా అమ్మా! అదో కథ!"

రోజూలాగే ఆ రోజు కూడా దండుకుని సాయంత్రం సత్రం వైపుకి బయలుదేరాను. అకస్మాత్తుగా గాలి దుమారం లేచి భూమి ఆకాశం ఏకమయిపోయినట్లు ఎర్రని ధూళిని లేపి ఎక్కడివాళ్ళనక్కడే ఆపేసింది. ఆ గాలి దుమారం తగ్గకుండానే పెద్ద ఉరుములు. మెరుపులతో వర్షం ప్రారంభమయింది. గాలికి కరెంటు కూడా పోయి వీధులన్నీ కారుచీకట్లు కమ్మేశాయి. తడిసి ముద్దవుతున్న నాకు ఎటు వెళ్ళాలో తోచక ఓ అరుగు ఎక్కి మూలగా నిలబడ్డాను. ఇంతలో 'ఎవరూ?' అన్నమాట విని, "నేను బాబయ్యా ముష్టిదాన్ని వాన తగ్గగానే పోతానయ్యా!" అన్నాను. తలుపు తీసుకుని బైటికొచ్చిన వ్యక్తి నాకేసి ఎగాదిగా చూసి 'ఏవమ్మా బాగా తడిసిపోయావు అలా ఈ మూల కూచో" అంటూ వీధి గది చూపించాడు. జల్లుపడి తడిసి వణికిపోతున్న నేను ఆ గదిలోకి వెళ్లనా, మాననా? అని సంశయిస్తూ "వద్దు బాబయ్యా గది కూడా నా బట్టల నీళ్ళతో తడిసిపోతుంది" అన్నదానికి ఆ బాబు లోనికెళ్ళి ఓ చీర తెచ్చి ఇచ్చి ఆ గదిలోకెళ్ళి ఈ చీర కట్టుకుని కూర్చో. పాపం బాగా తడిసి ముద్దయిపోయావన్నాడు. ఆ బాబుకి దణ్ణంపెట్టి చీర మార్చుకుని ఓ మూలగా కూర్చున్నాను. 'పొద్దోయి వచ్చిన చుట్టం, వాన వదల్దన్న సామెతని రుజువు పరుస్తూ, ఆకాశం చిల్లడినట్లు పిడుగులతో వర్షం కుంభవృష్టిగా కురవసాగింది. ఆ బాబే ఓ విస్తట్లో కాస్త అన్నం పెడితే తిని ఓ మూలగా నడుం వాల్చాను.

మంచి నిద్రలో వున్న నన్ను ఎవరో తట్టినట్లయి లేచాను. ఇంకెవరు? ఇంతసేపూ నా దృష్టిలో ఎంతో ధర్మాత్ముడు, దయార్ద్ర హృదయుడు అయిన ఆ మహారాజే. కైపెక్కిన కళ్ళల్లో కామం కొట్టొచ్చినట్లు కనపడసాగింది. ఆ ఉరుములు, పిడుగుల్లో నా ఏడుపూ, అరుపులూ కలిసిపోతూ, నా జీవితం మరోసారి నాశనం అయింది. ఆ కీచకుడు తన నిషా వదలగానే నన్ను బైటికి పొమ్మని తలుపేసు కున్నాడు. ఆ ఉరుముల్లాగే ఈ సంఘటన నా హృదయాన్ని బద్దలుకొడుతోంది. ఆకాశం చిల్లుపడి వర్షం కురుస్తోందా? అన్నట్లే, నా కళ్ళూ చిల్లు పడినట్లు ఏడవసాగాను. ఆ

## కథా రచయిత(త్రు)లకు మనవి

'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వార పత్రికకు కథలు పంపేవారు ఈ క్రింది విషయాలు గమనింప కోరతాము.

★ కథ అర రావు సైజులో 8 పేజీలు మించరాదు.

★ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

★ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

★ కథలను త్రిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. – ఎడిటర్

ప్రళయంలో నా రోదన వినేదెవరు? ఏడ్చి, ఏడ్చి నన్ను నేను ఓదార్చుకుని మళ్ళీ సత్రంకి బయలుదేరాను.

అమ్మా! ఆ రాత్రి ఫలితమే తల్లీ ఈ బిడ్డ" అంటూ చెప్పింది.

దాని కథంతా విన్న నాకెంతో జాలేసింది.

'ముష్టిముండ' అని తిట్టే పెద్దపెద్ద జమిందార్ల ధర్మమా అని అది ముష్టిదయింది. పెద్దింటివాళ్ళే నీతి నియమాలూ లేకుండా దాని జీవితాన్ని నాశనం చేశారు. అందులో ఏ ఒక్కడైనా దాన్ని పెళ్ళాడి భార్యగా దానికోనీడ నివ్వొచ్చుగా? ఇవ్వరు! కారణం వారికి దాని ముష్టి రూపు, జాతి, వృత్తి అడ్డొస్తుంది. వారిక్కావలసింది దాని యవ్వనం మాత్రమే. భార్యగా స్వీకరిస్తే వారి పరువు ప్రతిష్టలకి భంగమని వెనకాడేవారికి చాటుమాటుగా దాన్నుపయోగించుకోడానికవేం అడ్డురావు. ఇలాంటి భర్తలుండబట్టే ఆ భార్యలకీ వయసులో వున్నవారిని పనిలో పెట్టుకోవాలంటే దడ, వణుకుగాబోలు.

ఆ రోజు లగాయతూ అటుగా వెళ్ళినప్పుడు దానికి నాకు తోచింది ఎంతో కొంత ఇచ్చే దాన్ని.

రోజూలాగే ఓ రోజు దానికి డబ్బులివ్వ డానికి వెళ్ళినప్పుడు ఆ ముష్టిది పిల్లాడిని పడుకోబెడుతోంది. నిద్రపోయిన పిల్లాడికి కప్పిన చీర నన్నక్కడే నిలబెట్టేసింది. 'ఎక్కడిదే నీకాచీర?" అన్న దానికి ఆ వర్షం రాత్రి నన్ను కాటేసిన నాగుపాముగాడిచ్చిన చీరిదేనమ్మా!" అది నాకు కట్టుకోవాలని వుండదమ్మా. ఆడి తండ్రిది గనక వాడికే వాడుతున్నాను" అంది. వెంటనే ఇంటికొచ్చి బీరువా తీసి వెతికాను. నేను వెతికిన చీర కనపడలేదు. వెంటనే నాకో ఆలోచన వచ్చి బీరువాలో మీరు దాచిన డబ్బులోంచి మూడు వేలు తీసుకుని బయలుదేరాను. తిన్నగా ఆ ముష్టిదాని దగ్గర కెళ్ళి 'లచ్చీ నీకో మూడువేలిస్తాను ఆ బాబుని నాకిచ్చెయ్యి' అన్నదానికి, 'ఆరు నూరైనా, నూరు ఆరైనా నా బిడ్డని అమ్మనంది. అప్పుడు 'లచ్చీ ఈ బాబుని పిల్లలు లేని నేను పెంచుకుంటాను. పెద్ద చదువు చెప్పిస్తాను. అదీకాక అప్పుడప్పుడూ నీ బిడ్డని నీకు చూపిస్తాను. దానికంటే ముఖ్యంగా నీకు మా మహిళాసంస్థలో ఆయా పని ఇప్పిస్తాను' అని నచ్చజెప్పి ఆ పిల్లాడిని తీసుకున్నాను.

ముందు యివ్వనన్నా నా బలవంతం మీద ఒప్పుకుని పిల్లాడిని యిచ్చింది. ఆ ముష్టిదాన్ని మా సంస్థలో ఆయాగా చేర్పిద్దామనుకుంటున్న తరుణంలో దురదృష్టవశాత్తూ అది లారీకింద పడి మరణించిందని తెలిసింది. ఇన్నాళ్ళూ దాని కొడుకునే .. సారీ మీ కొడుకునే డబ్బిచ్చి అలా పెంచాను.

ఇప్పుడు మీరే చెప్పండి వీడు ఎవడికి పుట్టాడో! వాడు నాకేమవుతాడో!!

సరే పోనీ – వాడు వాళ్ళ నాన్నలా పెద్ద చదువు చదివి, పెద్ద ఉద్యోగస్తుడవ్వాలా? లేక వాడి తల్లిలా అడుక్కోవాలా? పెద్ద ఇంజనీరు కొడుకైన వాడికి ముష్టెత్తుకునే ఖర్మ ఎందుకు పట్టాలి? మీ క్షణికోద్రేకానికి ఈ పసిగుడ్డెందుకు బలికావాలి? మీవంటి కామాంధులకి ఎందరాడవాళ్ళు వారికి పుట్టిన ఇలాంటి పిల్లలు బలవుతున్నారో ఆలోచించండి. అసలీకథంతా మీకెలా చెప్పడమా అని ఎదురుచూస్తున్న నాకు మీ అంతట మీరే మంచి అవకాశాన్ని కలుగజేశారు, ఎంతో సంతోషం.

ఇప్పుడు చెప్పండి! నేను చేసిన కులటపనేమిటో! రండిప్పుడు నా పీక నొక్కడానికి!" అన్నదానికి రాతి విగ్రహంలా కూర్చున్న ఫణిని చూసి నవ్వుతూ లేచి, 'బాబుకి పాలు తెస్తాను ఎత్తుకోండి' అంటూ, ఫణి వళ్ళో బాబుని కూర్చుబెట్టి వంటింట్లోకి వెళ్ళి పోయింది విద్య.

మాటలు రానివాడిలా పిల్లాడినందుకున్నాడు ఫణి.


గ్యాస్ ట్రబుల్
మలబద్ధకము
అజీర్ణము తో
బాధ పడుతున్నారా?
క్యాప్‌జైమ్
చూర్ణమ్ ను వాడండి


తయారుచేయువారు :
చంద్రిక ఆయుర్వేదిక్ ఫార్మసీ
విజయవాడ-9
మార్కెట్ చేయువారు :
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.,
పార్కురోడ్, విజయవాడ-1
ఫోన్ : 2424133